**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 06 సెప్టెంబర్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు – రెన్యూవల్ ఉత్తర్వులు విడుదల చేయుట గురించి...**

**ఆర్యా!**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి కాంట్రాక్టు లెక్చరర్స్ చేస్తున్న కృషి గురించి మీకు తెలుసు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చే కృషిలో భాగంగా గతానికి, ప్రస్తుతానికి ఎంతో తేడా ఉంది. ప్రభుత్వ జూనియర్ కలాశాలల్లో మరియ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లకు 2019 –20 విద్యా సంవత్సరంలో 12 నెలల కాలానికి ఉత్తర్వులు విడుదల చేశారు. కానీ 2020–21 విద్యా సంవత్సరానికి నేటి వరకు ఉత్తర్వులు విడుదల కాలేదు.

ది.04.04.2020 తేదీన కరోనా సహాయార్థం రెండు రోజుల వేతనాన్ని ఈ అద్యాపకులు విరాళంగా ప్రకటించారు. ఆ సందర్భంలో మీరు కూడా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి వేతనాల్ని రెన్యూవల్ చేయాలనే సమస్య మీ దృష్టికి వచ్చింది. కానీ జి.వో. మాత్రం ఇప్పటికీ విడుదల కాలేదు. ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో కాంట్రాక్టు లెక్చరర్ల కుటుంబాలు 6 నెలల నుండి వేతనాలు లేక చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రస్తుతం కళాశాలలకు హాజరవుతూ ఆన్‌లైన్ తరగతులు కూడా బోధిస్తున్నారు. కావున తమరు ప్రత్యేక శ్రద్ధతో వెంటనే జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల కాంట్రాక్టు అద్యాపకుల వేతనాల విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి